తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 186
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం, 06-02-2024

జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన
జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
email: jayabherinews@
gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

## జయభేరి అక్షర తూటా

తె...లంగా..ణ రా....జకీయం
ఒకవైపు మేడారం జాతర మొదలవుతున్న తరుణం..

ఇంకోవైపు ఫ్రస్టేషన్లో
బి ఆర్ఎస్ నేతలు....

సన్నాసి, దద్దమ్మ, రండ,
లాగుల తొండలు తోలుతాం,యాప చెట్టుకు వేలాడదీస్తాం...
ఇలాంటి మాటలన్ని అధికార ప్రతిపక్ష
నేతల మధ్య మాటలు మంటలు....

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మీ బండారం
బయటపెడతాం మీ అవినీతిని తోడుతాం అంటే....

మరి చూస్తూ ఊరుకుంటారా!?
ఇలాంటి మాటలు వాళ్లు అంటారంట...
అసలే ఇది...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889





## వాహనాల నంబర్ ప్లేట్ల మార్పు పై రవాణా శాఖ గైడ్లైన్స్

- మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు

జయభేరి, హైదరాబాద్ ఫిబ్రవరి 5

వాహనాల కూడా సిద్ధం చేస్తోంది. ఆదివారం జరిగిన తెలంగాణ మంత్రి మండలి సమావేశంలో తెలంగాణ రాష్ట్రం పేరును టీఎస్కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 10 వేల నూతన వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే ఇకపై కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు. దీంతో ప్రస్తుతం టీఎస్గా ఉన్న నెంబర్ ప్లేట్లు కొనసాగనున్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి.



## ఫైనాన్స్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగానే ఉంటాయి

- మంత్రి నిర్మలా సీతారామన్, అధీర్ రంజన్ చౌదరి మధ్య మాటల యుద్ధం
- ఆయా రాష్ట్రాల పట్ల వివక్ష కనబరుస్తున్నామని ఆరోపించడం సరికాదు
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

మిగతా 2 లో




# మూడోసారి మేమే గెలుస్తాం

జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:

అబ్ కీ బార్ మోదీ సర్కార్.. మా పాలనను వెయ్యేళ్లు గుర్తుంచుకుంటారు.. మూడోసారి అధికారంలోకి వచ్చాక ఇంకా మరిన్ని సంచలన నిర్ణయాలు తీసుకుంటాం.. వందరోజుల్లో మా ప్రభుత్వం మరోసారి ఏర్పడబోతుంది.. ఎన్డీయే తప్పకుండా **400** సీట్లు గెలుస్తుంది.. బీజేపీకి **370** సీట్లు వస్తాయి.. అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రధాని మోదీ సోమవారం మాట్లాడారు. ఈ సంరద్భంగా విపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. దేశాన్ని విభజించడమే విపక్షాల లక్ష్యమంటూ మోదీ సెటైర్లు వేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ విపక్షాలు అదే స్థానంలో ఉండాలని తీర్మానించుకున్నాయి.. అందుకు విపక్షాలకు ధన్యవాదాలు అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. కొంత మంది లోక్సభ సీటును మార్చుకున్నారు.. ఈసారి వాళ్లు రాజ్యసభకు వచ్చే ఆలోచనలో ఉన్నారన్నారు. బీజేపీపై పోటీకి విపక్ష నేతలు వణికిపోతున్నారని.. దొడ్డిదారిన రాజ్యసభకు వచ్చే ప్రయత్నాలుచేస్తున్నారన్నారు. దేశంలో నాలుగు వ్యవస్థలు పటిష్టంగా ఉన్నప్పుడే.. ప్రజాస్వామ్యం విరాజిల్లుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశాన్ని విభజించడమే విపక్షాల లక్ష్యమని.. ప్రజలు మీకు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదన్నారు. వారి ఆలోచనా తీరును దేశం గమనిస్తోందని.. విపక్షాల ఈ దుస్థితికి కాంగ్రెస్ పార్టీనే కారణమంటూ విమర్శించారు. తోటి విపక్షాలను కాంగ్రెస్ ఎదగనీయడం లేదని.. వారి బద్ధకాన్ని చూస్తుంటే జాలేస్తుందన్నారు. కాంగ్రెస్ ఆలోచనా విధానం దేశానికి చాలా నష్టమంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నా.. వారి తీరు మారలేదన్నారు. కూటమి నేతల్లో ఒకరిపై ఒకరికి గౌరవం లేదన్నారు. తమకు ఓట్లు కాదని.. ప్రజల హృదయాలే ముఖ్యమంటూ మోదీ పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి అబద్దాల సీఎం



జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 5

నీటి పారుదలశాఖలో అవకతవకలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలకు మాజీ మంత్రి హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ మీడియా సమావేశంలో హరీశ్ రావు చేసింది వితండవాదం తప్ప మరేమీ లేదని అన్నారు. కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని విమర్శించారు. సీఎం చెప్పినట్లుగాతాము పదవుల కోసం పెదవులు మూసుకోలేదని అన్నారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రెవంత్ రెడ్డి, ఆయన మంత్రుల్లో ఇప్పుడు ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డే అని గుర్తు చేశారు. పోతిరెడ్డిపాడుకు కన్నం పెట్టి శ్రీశైలం నీరు ఆంధ్రా ప్రాంతానికి తరలించిన సమయంలో ఇచ్చిన జీవోకు తాము అందుకు వ్యతిరేకంగా అసెంబ్లీని స్తంభింపజేశామని అన్నారు. సోమవారం (ఫిబ్రవరి 5) హరీశ్ రావు ప్రెస్ మీట్ నిర్వహించారు. తాము

మిగతా 2 లో



## ప్రజల ఆకాంక్ష మేరకే... 'జయ జయహే తెలంగాణ'

- "ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే.
- ట్విట్టర్ వేదికగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంచలన నిర్ణయాలు తీసుకుంటూ వార్తల్లో నిలుస్తోంది. "ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముందుకు వెళ్తున్నాం. 'జయ జయహే తెలంగాణ....' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా తెలంగాణ తల్లిని రూపొందిస్తాం. రాచరికపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నం రూపొందిస్తాం. వాహన రిజిస్ట్రేషన్లలో టీఎస్ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన టీజీ అక్షరాలు ఉంటాయి. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే మా నిర్ణయాలు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్లో నిర్ణయం తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.కేబినెట్

మిగతా 2 లో

## కేసీఆర్ పై సీబీఐ



జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:

భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు, ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపై ఎట్టకేలకు ప్రజాప్రయోజన వ్యాజ్యం హైకోర్టులో దాఖలైంది. మేడిగడ్డ కుంగుబాటుపై సీబీఐ విచారణ జరిపించాలని కాంగ్రెస్ నాయకుడు నిరంజన్రెడ్డి పిల్ వేశారు. అయితే ఇప్పటికే వివరాలు సమర్పించాలని ప్రభుత్వం గత ప్రభుత్వాన్నే ఆదేశించింది. అయితే కొంత మసయం కావాలని అడ్వకేట్ జనరల్ కోరారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కొత్త కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తాజాగా మేడి గడ్డ కుంగుబాటుపై మరోమారు హైకోర్టు విచారణ జరిపింది. నివేదిక ఏమైందని ప్రభుత్వాన్ని అడిగింది. ఏం చేద్దామని ప్రశ్నించింది. మళ్లీ రెండు వారాల గడువు ఇచ్చింది. మరోవైపు విచారణకు తాము సిద్ధమని ఇప్పటికే సీబీఐ హైకోర్టుకు తెలిపింది.ఇప్పుడు

మిగతా 2 లో

## వెలుగులోకి వస్తున్న పేటీఎం అక్రమాలు




జయభేరి, ముంబై, ఫిబ్రవరి 5:

పేటీఎమ్లో వందలాది అకౌంట్లకు సరైన ఐడెంటిఫికేషన్ లేదని ఆర్బీఐ తీవ్ర అసహనంతో ఉంది. అందుకే ఆ కంపెనీపై ఆంక్షలు విధించినట్టు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆయా అకౌంట్లు సరైన విధంగా చేయకుండానే నడుస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ గుర్తించింది. అయినా అదే ఖాతాల నుంచి కోట్లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ కారణంగా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగే ప్రమాదముందని తేల్చి చెబుతోంది. వెయ్యికి పైగా అకౌంట్స్ ఒకటే PAN నంబర్తో లింక్ అయ్యి ఉండడం

మిగతా 2 లో

## ఆ రెండింటికి రేషన్ కార్డే...



జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 5 :

తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో ఒకటైన 200 ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అధికారులు కూడా ఉచిత విద్యుత్ అందించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్కు చెందిన బృందం శనివారం బెంగళూరు వెళ్లింది. బెంగళూరు విద్యుత్ సరఫరా కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని సందర్శించింది. గృహ జ్యోతి పథకం అమలును అర్థం చేసుకోవడానికి తెలంగాణ అధికారులు బెస్కామ్ కార్యాలయాన్ని

మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▸▸ మొదటిపేజీ తరువాయి



## రేవంత్ రెడ్డి అబద్దాల సీఎం

మంత్రులుగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు జీవో వచ్చిందని సీం రేవంత్ రెడ్డి అన్నార ని, అది తప్పని హరీశ్ రావు కొట్టిపారేశారు. తాము రాజీనామాలు చేసిన మూడు నెలలకు ఆ జీవో వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణకు అన్యాయం చేస్తుంటే పదవు లను గడ్డిపోచలుగా వదిలేశామని అన్నారు. పోతిరెడ్డిపాడు కోసం వైఎస్ 2005లో సెప్టెంబరు 13న జీవో తెచ్చారని.. ఆ తర్వాత మూడు నెలలకు మరో జీవో ఇచ్చారని అన్నారు. తాము అదే ఏడాది జులైలోనే బయటకు వచ్చేశామని అన్నారు. ప్రాజెక్టులను అప్పగిస్తూ కేసీఆరే సంతకం చేశారని సీఎం చెప్పిన విషయాన్ని హరీశ్ రావు గుర్తు చేశారు. అసలు కేఆర్ఎంబీ సమావేశానికి కేసీఆర్ హాజరు కాలేదని అన్నారు. ఇంతకంటే అబద్ధాల ముఖ్యమంత్రి ఉంటారా అని అన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై కేసీఆర్ స్పందించలేదని సీఎం చెప్పారని.. రాయలసీమ ఎత్తిపోతలపై స్టే తీసుకొచ్చిందే బీఆర్ఎస్ కదా అని అన్నారు. సీఎం నోరు జారినా.. రెచ్చగొట్టినా మేం రెచ్చిపోబోమని అన్నారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడేందుకు తాము సిద్ధమని అన్నారు. తాము అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షమే అని అన్నారు. విషయం తెలియని వారే విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలను చెప్పిన సమయానికి చెప్పినట్లుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం సన్నద్ధత సమావేశం కాకుండా మీడియా సమావేశం పెట్టారని అన్నారు. సన్నద్ధత కాకుండా వస్తే అడ్డంగా దొరికి పోతారని అన్నారు. రాజకీయాలకంటే రాష్ట్ర ప్రయోజనాలే బీఆర్ఎస్ ప్రాధాన్యం అని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వంతో కలిసి వస్తామని అన్నారు. అఖిలపక్షం ఏర్పాటు చేస్తే ఢిల్లీకి కలిసి వెళ్తామని అన్నారు. బేషజాలకు పోకుండా ప్రజలకు సీఎం క్షమాపణలు చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ అధికారులు డ్యాంపైకి వెళ్లాలంటే కేఆర్ఎంబీ అనుమతి కావాలని.. ప్రాజెక్టుల నిర్వహణ కేఆర్ఎంబీకి ఇవ్వడానికి అధికారులు ఒప్పుకున్నారని అన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించారని పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయని అన్నారు. వార్తలు తప్పు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వివరణ ఇవ్వలేదని అన్నారు. ప్రాజెక్టుల అప్పగింత నిజం కాకపోతే ఉద్యోగల జీతాల ప్రస్తావన ఎందుకని అన్నారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించలేదని చెప్పారు. ఈ రెండు నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టులను ఢిల్లీ చేతిలో పెట్టారని అన్నారు.

## కేసీఆర్ పై సీబీఐ

అందరి దృష్టి కాంగ్రెస్ సర్కార్పై పడింది. ఇప్పటికే విజిలెన్స్ విచారణ చేపించిన సీఎం రేవంత్రెడ్డి ప్రాథమిక నివేదిక ఇవ్వాలని కోరింది. ఈమేరకు విజిలెన్స్ నివేదిక సిద్ధం చేస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లోగా ఈ నివేదిక ప్రభుత్వానికి అందించే అవకాశం ఉంది. ఇందులో మేడిగడ్డలోనే రూ.3,200 కోట్ల అవినీతి జరిగినట్లు సమాచారం. ఈ క్రమంలో కోర్టు నివేదిక కావాలని కోరడంతో ఇప్పుడ రాష్ట్ర ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందన్న ఆసక్తి నెలకొంది. సీబీఐ విచారణకు ఓకే చెబుతుందా.. లేక కేసీఆర్తో లాలూచీ పడి వెనుకడుగు వేస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం అంగీకరిస్తే సీబీఐ రంగంలోకి దిగుతుంది.

## ప్రజల ఆకాంక్ష మేరకే...

సమావేశంలో రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్టాపిక్గా నిలిచాయి. ''జయ జయహే తెలంగాణ'' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించడం.. అలాగే వాహన రిజిస్ట్రేషన్లలో ఇక నుంచి టీఎస్ బదులు టీజీగా మారుస్తూ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో మారుతున్న విధానాలు, కేబినెట్లో తీసుకున్న సంచలన నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు.

## ఆ రెండింటికి రేషన్ కార్డే...

సందర్శించారు.తెలంగాణకు చెందిన ఐఏఎస్ అధికారి ముషారఫ్ ఫరూఖీ నేతృత్వంలో బృందం కర్ణాటకకు వెళ్లింది. తెలంగాణ రాష్ట్రంలో ఇదే విధమైన ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడానికి గృహ జ్యోతి పథకం గురించి ఇన్పుట్లు తీసుకోవడానికి బెంగళూరు వెళ్లారు. వారు బెస్కామ్ ఎండి మహతేష్ బిలాగి, డైరెక్టర్ ఫైనాన్స్ ధర్షన్ జె, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రెవెన్యూ సెక్షన్ అధికారులతో చర్చలు జరిపారు.గృహ జ్యోతి పథకం కింద, కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నివాస గృహాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ను అందిస్తోంది.2023 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఒకటి. ఈ పథకం ద్వారా ప్రభుత్వంపై ఏటా దాదాపు రూ.13,910 కోట్లు భారం పడే అవకాశం ఉంది. అయితే ఈ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందేందుకు ఎవరు అర్హులని సందేహాలు వస్తున్నాయి.రేషన్ కార్డు ఉన్నవారికే ఈ ఉచిత విద్యుత్ పథకానికి అర్హులుగా ప్రకటించారు. అయితే కిరాయి ఉండేవారికి ఎలా ఉచిత విద్యుత్ అందిస్తారానేది ప్రశ్నగా మారింది. ఈ ఉచిత విద్యుత్ పాటు త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ ఇచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం పథకాన్ని కూడా ప్రారంభించే అవకాశం ఉంది. దీంతో పాటు కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

## వెలుగులోకి వస్తున్న పేటీఎం అక్రమాలు

ఆందోళన కలిగించింది. రిజర్వ్ బ్యాంక్ వెరిఫికేషన్లో ఈ లొసుగు బయటపడింది. మనీ లాండరింగ్ కోసమే ఇలా కొంత మంది ఒకటే ప్యాన్ నంబర్ ఇచ్చి ఉండొచ్చని ఆర్బీఐ భావిస్తోంది. ఇదే విషయాన్ని ఈడీతో పాటు హోం మంత్రిత్వ శాఖకి, ప్రధాని కార్యాలయానికి వెల్లడించింది. ఈ వివరాలు పంపింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లో ఏవైనా అవకతవకలు జరిగాయని తెలిస్తే వెంటనే ఈడీ రంగంలోకి దిగి తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. కీలక విషయం ఏంటంటే...పేటీఎమ్ గ్రూప్లో అంతర్గతంగా కొన్ని భారీ లావాదేవీలు జరిగాయి. వీటికి సంబంధించి ఎలాంటి వివరాలూ లేవు. అందుకే...పూర్తిగా వ్యవస్థపైనే అనుమానం వ్యక్తం చేస్తోంది రిజర్వ్ బ్యాంక్. దాంతో పాటు పేరెంట్ కంపెనీ వన్ 97 కమ్యూనికేషన్స్ పైనా నిఘా పెట్టింది. పేటీఎం లో జరుగుతున్న లావాదేవీలకు సరైన భద్రత లేదన్న వాదనలూ వినిపిస్తున్నాయి. అందుకే...అప్పటికప్పుడు పేటీఎమ్ పేమెంట్స్ బ్యాంక్ లావాదేవీలపై ఆంక్షలు విధించాల్సి వచ్చింది. ప్రస్తుతం సేవింగ్స్ అకౌంట్లున్న వాళ్లు, వాలెట్స్తో పాటు ఫాస్టాగ్లు రీఛార్జ్లు చేసుకున్న వాళ్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఆర్బీఐ నోటీసుల కారణంగా...పేటీఎమ్ స్టాక్పై ప్రతికూల ప్రభావం పడింది. రెండు రోజుల్లోనే 36% మేర పడిపోయింది. అంటే మార్కెట్ వాల్యూ పరంగా చూస్తే 2 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది.అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన వెబ్సైట్లో పేటీఎంకు సంబంధించిన కొన్ని సేవలను అనుమతిస్తారని తెలిపారు. వినియోగదారులు వాలెట్లో మిగిలిన బ్యాలెన్స్ను వారి సేవింగ్స్ ఖాతాకు ట్రాన్స్ఫర్ చేసుకోవచ్చు. 'నిబంధనలు సరిగ్గా పాటించకపోవడం, బ్యాంకులో మెటీరియల్ పర్యవేక్షణపై ఆందోళనలు తలెత్తడం' కారణంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆర్బీఐ పేర్కొంది. ఎక్స్టర్నల్ పార్టీలు కంపెనీ సిస్టంలపై చేసిన ఆడిట్లో ఈ వివరాలు వెల్లడయ్యాయని ప్రకటించింది. ఒకసారి గణాంకాలు పరిశీలిస్తే 2018లో దాదాపు మూడు కోట్ల మంది పేటీయం ద్వారా చెల్లింపులు జరిపేవారు. అక్కడి నుంచి ఈ సంఖ్య పెరుగుతూనే వచ్చింది. ఇప్పుడు బ్యాన్ అయింది కాబట్టి వినియోగదారులు వేరే ఆప్షన్లు పరిశీలించక తప్పదు. ఆర్బీఐ వెబ్సైట్ ప్రకారం పేటీయం కస్టమర్లు సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు, కరెంట్ ఖాతాలు, ప్రీపెయిడ్ సాధనాలు, ఫాస్టాగ్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్లలో ఎలాంటి పరిమితి లేకుండా మిగిలిన బ్యాలెన్స్ను విత్ డ్రా చేసుకోవచ్చు లేదా ఉపయోగించుకోవచ్చు.

### కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# ధరణి ఇది ఒక మాయల వల..!?

### బంగాళాఖాతంలో తొక్కేస్తాం అన్న మాటను ప్రభుత్వం నిలబెట్టుకుంటుందా?

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఐదు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రం లో కెసిఆర్ ప్రభుత్వం విప్ల వాత్మకమైన మార్పుగా అభి వర్ణిస్తూ ధరణిని ప్రవేశపెట్టారు. ఆ తర్వాత ఏం జరిగింది నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బంగాళాఖా తంలో తొక్కేస్తాం అన్న మాటలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుకుంటుందా అనే అంశాలపై 'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ....**




**జయభేరి, హైదరాబాద్ :**

రాజకీయాల్లో మిత్రులు శత్రువులు శాశ్వతంగా ఎవరు ఉండరు అనేది వాస్తవం. ఎందుకు ఈ మాట చెబుతున్నాను అంటే ప్రతిపక్షంలో గత పది ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ధరణి మీద అనేకమార్లు నిరసన కార్యక్రమాలు చేస్తూ మేము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో తొక్కేస్తాం అన్న ఆ స్టేట్మెంటు నేడు అమలవుతుందా అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణిపై కొన్ని మార్పులు చేపడతాం అని మాట మారుస్తుంది. ధరణిపై ఆనాడు విపక్ష ంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వివాదాన్ని లేవనెత్తి దీన్ని భూస్థాపితం చేయాలన్న ఆలోచన నుండి దీంట్లో ధరణి అధ్యయన కమిటీ అని అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఓ కమిటీని నియమించింది. కమిటీ గత ప్రభుత్వంలో జరిగిన బాధ్యత రహితంగా ప్రవర్తించిన అధికారుల తప్పులను ఎత్తిచూపుతూ అటవీ అసైన్డ్ భూధాన్ ఎండోమెంట్ ఇలా రకరకాలుగా ఉన్న భూముల్లో ప్రభుత్వం ఎలా దారి మళ్లించింది అనే విషయాలను తప్పులను నిర్లక్ష్యాలను వెలికితీస్తూ అదే ధరణిని కంటిన్యూ చేయబోతోంది.. అంటే పేరు మార్చిన కాంగ్రెస్ ధరణిని మరో రూపంలో తప్పులను సరి చేస్తూ భూ సమస్యలను పరిష్కరించడానికి మరో పేరుతో రానుందా లేదంటే ఇదే పేరుతో కంటిన్యూ చేయనుందా అనేది మనం వేచి చూడాల్సిందే.

అసలు ధరణి ప్రతిష్టాత్మక విప్లవాత్మకమైనది అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివర్ణించి క్షణాల్లో రిజిస్ట్రేషన్ అయిపోతుంది ఒకరి భూమి ఒకరికి అన్యాకరాంతం కాకుండా ఉంటుంది అని ఎన్నో గొప్పలు చెప్పినా నాటి మాజీ ముఖ్యమంత్రి రకరకాల భూములను దార దత్తం చేసుకుని రాజుల కుటుంబాలకు కట్టబెట్టినట్టుగా సమాచారం బయటపడుతోంది.. ఒకనాడు రాజుల ఆ కంపెనీలు నష్టాల్లో ఉన్న పది సంవత్సరాల్లో వేలకోట్ల రూపాయలతో ఎలా ముందుకు నడిచింది అనే వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం పావులు కదుపుతోంది. ధరణి వచ్చిన తర్వాత ఎంతో మంది రైతులు ఉన్న భూమి పూర్తిగా పాస్ పుస్తకంలో లేకుండా సగం భూమి పాస్ పుస్తకంలో ఉండి మిగతా భూమి పాసుపుస్తకం లో ఎంట్రీ చేసుకోవడానికి ఇప్పటివరకు ఎమ్మార్వో ఆఫీసులో చుట్టూ కాళ్లు తరిగేలా తిరుగుతున్న దాఖలాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి... ధరణి లు వచ్చిన తరువాత ఆర్థిక అవసరాల కోసం భూమిని అమ్ముకుంటే కొన్న వాళ్ళ పేరు ఎక్కించాలన్న అనేక ఇబ్బందులు ఉండడంతో కొన్న కొనుగొలు దారులకు ఇబ్బందులు తప్పడం లేదు.. ధరణి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం అసైన్డ్ భూములు భూధాన్ భూములు అటవీ భూములు ఎండోమెంట్ భూములను దారి మళ్ళించిందని తమ ఇష్టా రీతిగా ధరణిని వాడుకున్నారని అనేక ఆరోపణలు వచ్చిన అవి ఇప్పుడు నిజమని ఒక్కొక్కటిగా తెలుస్తోంది.. అలాంటి ధరణిని లోపాలు మాత్రమే సరదిద్దుతామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తుంది... బంగాళాఖాతంలో కలిపేస్తాం అన్న ఆ మాట ఇప్పుడు తడబడి దాంట్లో దొర్లిన తప్పని మాత్రం తీసేస్తాం అంటున్నాడు రాజకీయంలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఎవరూ లేరనేది సరిగ్గా సరిపోతుంది అని నా అభిప్రాయం... ధరణి వచ్చిన తరువాత మెడిటేషన్ కి ఇబ్బందులు కొనుగోలుదారులకు ఇబ్బందులు తలెత్తుతుండడం అలాగే సర్వే నెంబర్లు యజమాని పేర్లు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి బలైనాన్న ఇబ్బందులు పడుతుండడం వారసత్వ భూమికి మార్పు కోసం చేసుకోమనడం అనేక రకాలైనటువంటి ఇబ్బందులు ధరణి లో ఉన్నాయని ధరణి అధ్యయన కమిటీ తెలుస్తోంది. అంతేకాదు స్లాట్ బుకింగ్ చేసుకోవాలంటే ఒక్కసారి బుకింగ్ చేసుకున్న తర్వాత అది క్యాన్సిల్ చేసుకుని తమ డబ్బును తాము వెనక్కి తీసుకోవాలి అంటే అది జరగని పనిగా పెండింగ్లో ఉంటూ వాయిదాలు పడుతూ డబ్బు రాకుండా పోవడం మైనస్ గా కనిపిస్తోంది. విలువైన భూములు వేలకోట్ల నిధులను ధరణి పేరుతో గత ప్రభుత్వం పూర్తిగా కొందరికి లాభం చేకూర్చడానికి కుట్ర చేసిందని అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి.. రాజుల కుటుంబానికి చెందిన ఓ కంపెనీకి ధారథంగా తెలంగాణ భూముల నిధులను దారి మళ్ళించి అనేక రూపాల్లో సొమ్మును పోగు చేసుకున్నారనే నిజాలు బయటికి వస్తున్నాయి.. ధరణిలో క్రయవిక్రయాల్లో పారదర్శకత పూర్తిగా దెబ్బ తినడంతో వేలకోట్ల విలువైన ఎకరాల భూములు అన్యకాంతంగా దారి మళ్ళాయి... పేరుకే ధరణి యూజర్ ఫ్రెండ్లీగా గత ప్రభుత్వం చెప్పుకున్న ఇప్పుడు దాన్లో ఉన్న లోపాలను వెలిగితేస్తున్న ధరణి అధ్యాయకమిటి అది యూజర్ ఫ్రెండ్లీ కాదు పూర్తిగా అక్రమాలకు కుట్రలకు వేదికైందనే నిజాలను బయటపెడుతోంది.. ధరణి అంటే అదొక మాయల వలని ధరణి అంటే అది ఒక కుట్రపూరిత మైన వ్యవస్థని చెప్పకనే ప్రజలకు అర్థమయ్యేటట్టు పచ్చి నిజాలను బయటపెడుతోంది... ధరణి పుణ్యమా అని ఇప్పటివరకు కూడా తమ సమస్యలు తీరక ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరిగే రైతుల కోసం ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

గతంలో ఎమ్మార్వోలు సరిగ్గా పని చేసేవారు అక్కడ సమస్య కాలేదు అంటే ఆర్డీఓ దగ్గర సమస్య పరిష్కారం అయ్యేది అక్కడ కాలేదు అంటే కలెక్టర్ దగ్గర కేసు పరిష్కారమై దాదాపు న్యాయం జరిగేది... కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం ధరణి అనే వ్యవస్థను తీసుకువచ్చి పూర్తిగా ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్లను వ్యవస్థను భ్రష్టు పట్టించారని అవినీతికి నిదర్శనంగా రెవెన్యూ ఉందని ప్రజలకు చెప్పకనే చెప్పి తాను మాత్రం ధరణి పేరుతో వేలకోట్ల విలువైన భూములను కొందరికి అప్పజెప్పడం ఇప్పుడు ప్రజల్లో చర్చాంశ నియమైతుంది... గతంలో ఎంతోమంది రెవెన్యూ వ్యవస్థపై నిపుణులు ధరణిలో ఇలా మార్పులు చేయాలి అని చెప్పినా పూర్తిగా గత ప్రభుత్వం నిరంకుశ పాలనతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిందని అనేకమంది న్యాయాన్నిపుణులు అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు.. మొత్తానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరణిని పాతాళంలో తొక్కేస్తాం అన్న మాటలు కాస్త శృతి తప్పి లోపాలను సరిచేస్తాం అని చెప్పడం దేనికి నిదర్శమని ప్రజలు ఒకరికొకరు చెవులు కొరుక్కుంటున్నారు....



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, కవి, సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

## సిఫారసులకు అనుగుణంగానే ఉంటాయి

**జయభేరి, న్యూఢిల్లీ ఫిబ్రవరి 5:**


'పన్నుల వాటా, రాష్ట్రాల మధ్య పంపిణీ' అనే అంశంపై పార్లమెంటులో సోమవారంనాడు చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. బీజేపీయేతర ప్రభుత్వాల పట్ల..మరీ ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు బకాయిలు, కేటాయింపుల విషయంలో 'వివక్ష' చూపుతున్నారంటూ అధీర్ రంజన్ చౌదరి ఆరోపించారు. అధీర్ మాటల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని నిర్మలా సీతారామన్ ఖండించారు. ఆయన మాటలు రాజకీయ కోణంలో ఉన్నాయని తప్పుపట్టారు. ''పన్నుల వాటా, రాష్ట్రాల మధ్య పంపిణీ ఫైనాన్స్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగానే ఉంటాయి. రాష్ట్రానికి ఒక రకంగా నిబంధనలు మార్చే హక్కు నాకు లేదు. కొన్ని రాష్ట్రాలు రాజకీయ రంగు పులుముతూ ఆయా రాష్ట్రాల పట్ల వివక్ష కనబరుస్తున్నామని ఆరోపించడం సరికాదు'' అని నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారు.చర్చ సందర్భంగా అధీర్ రంజన్ జోక్యం చేసుకుంటూ, రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపుతోందడానికి కర్ణాటక తాజా ఉదాహరణ అని అన్నారు. దీనిపై కర్ణాటక మంత్రివర్గమంతా ఆందోళన చెందుతున్నారని చెప్పారు. కొద్ది నెలల క్రితం వరకూ అంతా సవ్యంగానే ఉందని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సమస్య మొదలైందని ఆరోపించారు. దీనిపై నిర్మలా సీతారామన్ స్పందిస్తూ, ఎస్జీఎస్టీ 100 శాతం రాష్ట్రాలకు వెళుతుందని, ఇది ఆటోమేటిక్ ప్రొవిజన్ అని చెప్పారు. ఐజీఎస్టీ అనేది అంతర్రాష్ట్ర పేమెంట్లనీ, పీరియాడికల్గా సమీక్ష ఉంటుందని చెప్పారు. సీజీఎస్టీ అనేది ఫైనాన్స్ కమిషన్ డివైడ్ చేస్తుందన్నారు. తనంతతాను ఇష్టానుసారంగా ఎలాంటి మార్పులు చేర్పులు చేయడానికి కుదరదని, ఒక రాష్ట్రాన్ని ఇష్టపడటం, మరో రాష్ట్రానికి వ్యతిరేకంగా వ్యవహరించడం తమ పార్టీ రాజకీయాలకు కూడా విరుద్ధమని చెప్పారు. ఇందులో తన పాత్ర ఎంతమాత్రం లేదన్నారు. ప్రతి ఆర్థిక మంత్రి చేసినట్టుగానే 100 శాతం ఆర్థిక కమిషన్ సిఫారసులను తాను పాటిస్తానని, దీన్ని ఎలాంటి భయం, పక్షపాతం లేకుండా తాము చేపడతామని చెప్పారు. "ఫైనాన్స్ కమిషన్ చెప్పకుండా నేను చేయడానికి ఏమీ లేదు. దయజేసి నేను ఏదో వివక్ష చూపుతున్నానని ఊహించుకోవద్దు. ఫైనాన్స్ కమిషన్తో మాట్లాడండి'' అంటూ నిర్మలా సీతారామన్ తన చర్చను ముగించారు.

## భువనగిరి స్టూడెంట్స్ సూసైడ్

### బయటకొస్తున్న కొత్త కోణాలు

**జయభేరి, నల్గొండ,**

భువనగిరి జిల్లా కేంద్రంలో హాస్టల్ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినుల భవ్య (15), వైష్ణవి (15)ల ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతదేహాలపై గాయాలు, పంటిగాట్లు ఉన్నట్లు ఇరువురి బాలికల కుటుంబ సభ్యులు తెలిపారు. బాలికల హాస్టల్ లోకి వచ్చిన కొందరు ఆటో డ్రైవర్లు బాలికలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు తమకు తెలిసిందని వారు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సూసైడ్ నోట్ పైనా వారు అనుమానాలు వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ హాస్టల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా.. పోలీసులు అక్కడకు వెళ్లి ఆందోళనకారులకు సద్దిచెప్పారు. మరోవైపు, ఈ కేసులో వార్డెన్ శైలజతో పాటు వంట మనుషులు, పీఈటీ, ట్యూషన్ టీచర్, ఓ ఆటో డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేసి వారిని విచారిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థినులు హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. హైదరాబాద్ లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) హాస్టల్ లో ఉంటూ పట్టణంలోని రెడ్డివాడ బాలికోన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్నారు. రోజూ మాదిరిగానే శనివారం స్కూలుకు వెళ్లిన విద్యార్థినులు సాయంత్రం హాస్టల్ కు వచ్చారు. తర్వాత వసతి గృహంలో నిర్వహించే ట్యూషన్ కు హాజరు కాలేదు. టీచర్ పిలిచినా.. తాము రాత్రి భోజనం చేసి వస్తామని చెప్పి గదిలోనే ఉండిపోయారు. భోజనానికి కూడా రాకపోవడంతో ఓ విద్యార్థిని వారి గది వద్దకు వెళ్లి చూడగా.. ఇద్దరు విద్యార్థినులు రెండు ఫ్యాన్లకు ఉరి వేసుకుని కనిపించారు. ఈ విషయాన్ని సిబ్బందికి తెలియజేయగా.. వారు వెంటనే అంబులెన్సును రప్పించి ఇద్దరినీ జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. విద్యార్థినులను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై సమాచారం అందు



కున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. సంఘటనా స్థలంలో ఓ సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. స్నేహితులైన ఇద్దరు బాలికలు తమను వేధింపులకు గురి చేశారంటూ కొందరు 7వ తరగతి విద్యార్థినులు పీఈటీకి ఫిర్యాదు చేశారు. ఆమె వసతి గృహం వార్డెన్ శైలజకు సమాచారం ఇవ్వగా.. ఆమె ఇద్దరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ విషయాన్ని బాలికల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో తమపై ఫిర్యాదు చేశారనే మనస్తాపంతో, అవమానంగా భావించిన ఇద్దరు బాలికలు ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలంలో పోలీసులకు ఓ సూసైడ్ నోట్ లభ్యమైంది. 'మేము వెళ్లిపోతున్నందుకు అందరూ మమ్మల్ని క్షమించండి. మేం తప్పు చేయకపోయినా అందరూ మమ్మల్ని మాటలు అంటుంటే వాటిని తీసుకోలేకపోతున్నాం. మమ్మల్ని శైలజ మేడం తప్ప ఎవ్వరూ నమ్మడం లేదు. మా బాధ ఎవరికీ చెప్పుకోలేక ఇలా వెళ్లిపోతున్నాం. మా ఇద్దరినీ ఒకే చోట సమాధి చెయ్యండి.' అని సూసైడ్ నోట్ లో రాసి ఉంది. అయితే, తమ పిల్లలది ఆత్మహత్య కాదని.. హత్య అని విచారించి తమకు న్యాయం చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు ఇండోర్ నేపాల్ కరాటే చాంపియన్షిప్ బంగారు పతకాలు

**జయభేరి, కరీంనగర్ :**

క్రీడలలో కరాటేకు ప్రత్యేకత ఉన్నదని, అంతర్జాతీయ ఖ్యాతి పొందిన క్రీడగా పిలువబడినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఇండో నేపాల్ కరాటే చాంపియన్షిప్లో కరాటేలో బంగారు పతకాలు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సభకు ఆయన బ్ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వ క్రీడ అయిన కరాటేలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా ఆత్మవిశ్వాసం, పోరాట పటిమను పెంపొందించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. కరాటేలో చాలా రకాల విభాగాలు ఉంటాయని ప్రతి ఒక్కదానికి ప్రత్యేకత ఉన్నదని గుర్తు చేశారు. నేటి కాలంలో మహిళలు కూడా వారి ఆత్మ రక్షణకై కరాటే నేర్చుకోవడమే కాకుండా వాటిలోని విభాగాలను తెలుసుకొని పట్టు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రపంచంలో చాలా మంది కరాటేను ఇష్టపడతారని ఆ రంగంలో రాణించడానికై ప్రత్యేక శిక్షణ తీసుకుంటారని అభివర్ణించారు.



ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభ కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డా॥బి. ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఫిట్ ఇండియా లక్ష్యసాధనలో భాగంగా గోజు రోజు కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడినటువంటి ఇండో నేపాల్ కరాటే చాంపియన్షిప్లో పాఠశాలకు చెందినటువంటి ఓ. వంశవర్ధన్, 8వ తరగతి అండర్ 12 బాలుర విభాగంలో వెపన్లో బంగారు పతకం, కటాలో కాంస పతకం, ప్రణవి గౌతమ్, 3వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో వెపన్లో రజతం కటాలో కాంస్యం ,సుధీక్ష్య, 7వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో కటాలో రజతం, కుమిటేలో రజత పతకాలు సాధించడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. విజేతలకు పుష్ప గుచ్చాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేసి రాబోయే రోజుల్లో మరిన్ని టోర్నమెంట్లలో పాల్గొని అంతర్జాతీయ ఖ్యాతిని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వి "జయ భేరి"

తల తెగినప్పటికీ
కొన్ని దేహాలు ప్రయాణం చేస్తూనే వుంటాయి
జిర్రి పురుగులా..

మెదళ్లు లేని తలకాయలు
తల లేని దేహాలు
వున్నా లేకున్నా ఒక్కటే

తలలుంటేనే కదా..
ఎటుపోతున్నామో
ఎవ్వరి పంచన చేరుతున్నామో
ఏది మంచో ఏది చెడో తెలిసొచ్చేది

దారి తప్పుతున్న భౌతిక పరం పరలు
సమూహమై అలుముకునే సందర్భాలు
ఒకానొక అసంబద్ధ విషపు కాలములో
ఒక్కొక్కటిగా పోగుపడుతుంటాయి

బ్రతుకు భద్రతనుంచి
అమాంతం నెట్టివేయబడ్డ దేహం
ఒడ్డున పడ్డ చేపపిల్ల మాదిరిగా
గిలగిలా కొట్టుకోవటం
అసంకల్పితంగా జరిగిపోద్ది

పురుగు పడ్డ జామపండులా
మన తియ్యదనాలను
అదృశ్య రూపాలేవో
లోలోపల కొల్లగొడుతూనే వుంటాయి
కడుపు చించుకుంటే
కాళ్ల మీద పడుతుందేమో నని
ఆలోచించే వ్యవధిలోనే
అలుముకున్న డొల్లతనమంతా
ప్రపంచం ముందు దృశ్యమానమైపోతుంది

ద్వారాలు మూసుకున్న
చీకటి గదుల్లో దాక్కుంటే
నీ దేహంలో పుట్టిన రాచపుండు
సలపటం ఆపదు
కొన్ని గాయాలకు లేపనాలుండవు
కాలమే కరిగి వెన్నపూసై చల్లబరుస్తుంది
కొన్ని తేల్చుకోవాలన్నా విదిల్చుకోవాలన్నా
వెలుగు రెక్కల్ని విప్పుకోవాలి
సమర స్వరాల్ని కప్పుకోవాలి

మింగుడు పడని ఓ చిన్నమాట
శరమై మనసును తొలిచేస్తుంది
మంచంకోడుకు చిటికెన వేలుతగిలినా
ప్రాణం విలవిల్లాడిపోతుంది

సన్నివేశాలు.. సందార్భాలు ఏవైనా
కొన్ని నిట్టూర్పులను తూకం వేయలేం
అనివార్యంగానో అక్రమంగానో తగిలిన గాయం
చిన్నదా.. పెద్దదా.. అనేది
ఇప్పుడు... ప్రశ్న కాదు
నాలుగు దార్లు పరుచుకున్న
ఏ కూడలీ
ఇప్పుడు... నిశ్శబ్దం.. కాదు
అలుపెరగని వి 'జయ భేరి'..!



- డాక్టర్. కటుకోర్ముల్ల రమేష్
సెల్: 99490 83327

# ఆర్ఎంపి.. పిఎంపిలా సమస్యలు పరిష్కరించండి

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన మా జీవితాల్లో వెలుగు నింపండి**

**ప్రభుత్వానికి రాష్ట్రవ్యాప్తంగా 96 వేల పైచిలుకు ఆర్.ఎం.పి, పిఎంపీల వేడుకోలు**

**స్పర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పూనకంటి ఉపేందర్ రావు**




**జయభేరి, ఇల్లందు, కొత్తగూడెం :**

స్పర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాల్లో గిరిజన గ్రామాలలో సేవలందిస్తున్న ఆర్.ఎం.పి, పిఎంపి వైద్యులకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారుగా 96 వేల పైచిలుకు గ్రామీణ వైద్యులకు ఒకే విడతలో పారామెడిక్స్ శిక్షణ ఇచ్చి గ్రామీణ వైద్యులుగా గుర్తించాలని గత 30 సంవత్సరాలుగా గుర్తింపు కోసం ఎన్నో ప్రజా ఉద్యమాలు చేస్తున్న రాష్ట్రంలో ఏ ప్రభుత్వం కూడా ఆర్ఎంపీపీ,ఎంపీ వైద్యులను గుర్తించలేకపోయారు. 2009 డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామీణ వైద్యులకు ఒకే విడతలో పారామెడికల్ శిక్షణ ఇచ్చేందుకు జీవో ఇచ్చారు. దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మరణించాక వచ్చిన ప్రభుత్వాలు ఆర్ఎంపి, పిఎంపి వైద్యులను విస్మరించారు గ్రామీణ ప్రాంతంలో ప్రజలను ఆరోగ్యంతో పాటు సామాజిక అవగాహన తెలియజేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎంపీపీ, ఎంపీల సేవ ఆరోగ్య ప్రగతిలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలు అందించటం ఆర్ఎంపి ,పిఎంపి వైద్యులకు మాత్రమే సాధ్యమవుతుంది తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారుగా 96వేలు గ్రామీణ వైద్యులను ఒకే విడతలో పారామెడిస్ ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇస్తే క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించవచ్చు అని స్పర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పొనకంటి ఉపేందర్ రావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కాపాడుతున్న ఆర్.ఎం.పి, పి.ఎం.పి సేవలను ప్రోత్సహించాలన్నారు గ్రామీణ వైద్యులు వ్యాధి నివారణ పై మెలకువలు నేర్చుకోవాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎంపి,పీఎంపీ వైద్యులపై దాడులను ఆపాలని డిమాండ్ చేసారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 2009లో ఇచ్చిన జీవోను అమలు చేస్తూ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల సేవలను గుర్తించి వెంటనే పారామెడిక్స్ ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ అందించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామీణ వైద్యులు కోరుతున్నారు.



# ఎన్ వైకెఎస్ అడ్వైజరీ బోర్డ్ సభ్యుడిగా న్యాయవాది రాంబాబు దొంతమల్ల

**జయభేరి, మేడ్చల్/జవహార్ నగర్:**

కేంద్ర యూత్ ఎఫైర్స్ మరియు స్పోర్ట్స్ శాఖలో భాగమైన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (NYKS) సంస్థకు సంబంధించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడ్వైజరీ బోర్డ్ సభ్యుడిగా జవహార్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కు చెందిన న్యాయవాది రాంబాబు దొంతమల్ల నియామకమయ్యారు. నియామక ఉత్తర్వుల పత్రాన్ని ఎన్ వైకెఎస్ సంస్థ అధికారులు ఆయనకు అధికారికంగా అంచేశారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తన నియామకం కోసం సహకరించిన మేడ్చల్ జిల్లా బీ.జేపి పార్టీ



అధ్యక్షులు విక్రమ్ రెడ్డితో పాటు జిల్లా,రాష్ట్ర నాయకులను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు దొంతమల్ల మాట్లాడుతూ.. ఎన్ వైకెఎస్ తరపున జిల్లా లో సోషల్ సర్విస్, యూత్ వర్క్, స్పోర్ట్స్ , ఎడ్యుకేషన్, సాంస్కృతిక అంశాలకు సంబంధించి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

# వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

- **ఉత్కంఠ బరితంగా సాగిన అవిశ్వాసం**
- **అవిశ్వాసం వీగినట్లు ప్రకటించిన ఆర్డీవో**
- **పంతం నెగ్గించుకున్న కాంగ్రెస్**

**జయభేరి, ఇల్లందు :**

గత కొంత కాలంగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పై బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి సోమవారం తెర పడింది. గతంలో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన 19 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ ను కలిసి అవిశ్వాసం కోరుతూ వినతిపత్రం అందజేయగా అందుకు అనుగుణంగా సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆర్డిఓ శిరీష ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానాన్ని ఏర్పాటు చేశారు. ఇల్లందు మున్సిపాలిటీలో మొత్తం పాలక సభ్యులు 24 మంది ఉండగా ఎక్స్ అఫీషియో సభ్యునితో కలిపి 25 మంది



సభ్యులు ఉన్నారు. 2/3 మంది సభ్యుల మెజార్టీ మద్దతుతో ఓటు వేస్తే నెగ్గనున్న అవిశ్వాసంలో అవిశ్వాసం వీగిపోయింది. అవిశ్వాసం నేపథ్యంలో అధికార పార్టీ ప్రలోభాలకు బెదిరింపులకు దిగుతుందంటూ గతంలో పలువురు కౌన్సిలర్లు హైకోర్టును ఆశ్రయించగా ఉత్కంఠ భరితంగా సాగిన అవిశ్వాసం వీగిపోయింది. గతంలో అధికార పార్టీకి చెందిన 19 మంది వార్డు కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ ను కలిసి అవిశ్వాసం కోరుతూ వినతిపత్రం అందజేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్డిఓ శిరీష నేతృత్వంలో అవిశ్వాస తీర్మానాన్ని ఏర్పాటు చేయగా 15 మంది వార్డ్ కౌన్సిలర్ హాజరవడంతో చైర్మన్ పై పెట్టిన అవిశ్వాసం వీగినట్లు ఆర్డీవో శిరీష ప్రకటించారు. మున్సిపల్ చట్ట నిబంధనల ప్రకారం ఇల్లందులో 24 వార్డు కౌన్సిలర్ ఉండగా మూడో వంతు కౌన్సిలర్లు అనగా 17 మంది కౌన్సిలర్లు హాజరు హాజరు కావాల్సి ఉండగా 15 మంది మాత్రమే హాజరవడంతో అవిశ్వాసం వీగినట్లు ఆర్డీవో తెలిపారు. మొదటగా ఉదయం 11 గంటల వరకు అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయగా నిర్ణీత 15 మంది సభ్యులే హాజరవడంతో మరొక గంట వరకు వాయిదా వేయగా నిర్ణీత సమయం 12 గంటలు వరకు వేచి చూసిన 15 మంది సభ్యులు మాత్రమే ఉండగా చైర్మన్ పెట్టిన విశ్వాసం వీగిపోయిందని ఆర్డిఓ శిరీష ప్రకటించారు. అనంతరం తదుపరి చర్యలను జిల్లా కలెక్టర్ నిర్ణయిస్తారని తెలిపారు.




# యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**జయభేరి, ఉప్పల్ :**

తన దృష్టికి వచ్చిన యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రామంతపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. తన గెలుపుకు కృషిచేసిన యాదవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు సర్వ బాబు యాదవ్ ,యాదవ కుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి

**జయభేరి, ఇల్లందు :**

బిజేపి నాయకురాలు బానోత్ విజయ లక్ష్మి మహబూబాద్, భద్రాద్రి కొత్తగూడెం లో జరిగిన పార్టీ మీటింగ్ లో పాల్గొన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ సుదీర్ఘంగా సమర్థవంతంగా పాలన చేస్తున్నారని తాను వారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు.పేదలు బడుగు బలహీన వర్గాల కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతున్నారని ఒక పైసా అవినీతి లేకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలు పేదలకు చేరుతున్నాయని అన్నారు.



**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ విహారికా కాలనీ యందు నూతనంగా ఏర్పాటు చేసిన స్టీల్ & సిమెంటు షాపును మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ కలిసి ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు బండారి రవీందర్, జావిద్ ఖాన్, విహారికా కాలనీ అధ్యక్షులు సంగెపాక సుధాకర్, దంతూరి వెంకటేష్ గౌడ్, షాపు నిర్వాహకులు ఏఆర్ కె ఏజెన్సీ కృష్ణ కాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.**

**జయభేరి, మేడిపల్లి**



# బియ్యం.. నిత్యావసర సరుకుల అందజేత

**జయభేరి, కామారెడ్డి ఫిబ్రవరి 5 :**

బీబీపేట్ మండలం యాడవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వడ్ల సంగమేశ్వర్ గత ఐదు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ సోమవారం రోజున స్థానిక బిఆర్ఎస్ నాయకులతో ఇంటికీ వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. సంగమేశ్వర్ వంటి చురుకైన కార్యకర్త ను కోల్పోవడం ఆయన మరణం బాధాకరమని పార్టీకి తీరని లోటని పార్టీ ఎల్లపుడు అండగా వుంటుందన్నారు కుటుంభానికి భరోసా కల్పించేందుకు అన్ని విధాలుగా సహాకారం అందిస్తామని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జన్మదినం సందర్భంగా బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశామన్నారు కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రావు, ఎంపిటిసి లక్కార్స్ రవి, ఉపసర్పంచ్ హరీష్, మాజీ సర్పంచ్లు వెంకటేశం, సొసైటి డైరెక్టర్ కిషన్ రావు,బిఅర్ఎస్ నాయకులు రాజిరెడ్డి, లింగం, సిద్దాగౌడ్, గురువాచారి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేట ఎస్సై ని సన్మానం

**జయభేరి, కామారెడ్డి ఫిబ్రవరి 5:**



ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని లింగంపేట్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై చైతన్య రెడ్డి ని శాలువాతో ఆదివారం రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ ఆధ్వర్యంలో సన్మానించారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీ పై ఇటీవల లింగంపేట్ పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్సై చైతన్య రెడ్డిని వారు సన్మానించారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర మైనారిటీ మాజీ ఉపాధ్యక్షులు ఫాతియొద్దీన్, మాజీ, ఎంపిటిసి యదులు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవ సంఘం ఉపాధ్యక్షులు జొన్నలరాజు పోల్కంపేట మాజీ సర్పంచ్ ఎల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# బయటకు వస్తున్న శ్రీనివాస గౌడ్ ఆరాచకాలు

✍ జయభేరి, మహబూబ్ నగర్, ఫిబ్రవరి 5:

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవ ఉండదు. వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చున్నా ఇబ్బంది ఉండదు. ఇవే సామెతలను ఆ మంత్రి అని నిజం చేసి చూపించారు. భారత రాష్ట్ర సమితిలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఒకసారి ఎక్సైజ్, క్రీడల మంత్రిగా పనిచేసిన ఆయన.. కొన్ని శాఖల్లో తనకు అనుకూలమైన వ్యక్తులను నియమించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. క్రీడా శాఖ మంత్రిగా పని చేసినప్పుడు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో తనకు అనుకూలమైన వ్యక్తిని నియమించుకుంటే.. ఆ వ్యక్తి అక్కడ శిక్షణ పొందుతున్న యువతులను ఇబ్బంది పెట్టేవాడు.. దానికి సంబంధించి అప్పట్లో పలు కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఆ అధికారిని సస్పెండ్ చేశారు. ఈ విషయంపై భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత స్పందించడంతో అప్పుడు మంత్రిగా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్ ఆగ మేఘాల మీద స్పందించారు. అతనిపై వేటు వేశామని ట్విట్టర్ ద్వారా కవితకు బదులిచ్చారు. ఎమ్మెల్సీ కవిత స్పందించింది కాబట్టి అప్పటి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆ విషయంలో స్పందించారు. లేకుంటే విషయం వేరే తీరుగా ఉండేది.భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత మంత్రి శ్రీనివాస్ గౌడ్ లీలలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా నారాయణగూడ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ లో ల్యాబ్ అటెండెంట్ గా పని చేస్తున్న సత్యనారాయణ గౌడ్ అనే ఉద్యోగి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు దగ్గరి బంధువు. దీంతో ఆయన అండ చూసుకొని సత్యనారాయణ గౌడ్ 10 సంవత్సరాలుగా అసలు ఆఫీస్ కే వెళ్లలేదు. సంతకం పెట్టి వేతనం మాత్రం దర్జాగా తీసుకునేవాడు. మంత్రికి దగ్గర బంధువు కావడంతో మిగతా ఉద్యోగులెవరూ నోరు మెదిపేవారు కాదు. ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. గతంలో జరిగిన అవకతవకలపై చాలామంది నోరు విప్పుతున్నారు. ఇక సత్యనారాయణ గౌడ్ ఉదంతానికి సంబంధించి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మహేష్ కుమార్ రాష్ట్ర సర్కార్ కు ఫిర్యాదు చేశారు .ఇటీవల జెన్కోలో మహిళకు ఎటువంటి పరీక్ష రాయకున్నా ఏఈ ఉద్యోగం ఇవ్వటం చర్చనీయాంశం కావడం.. దానిపై ప్రభుత్వం స్పందించడంతో గత పాలకుల వ్యవహారం మరోసారి బయటపడింది. ఈ క్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ అటెండ్ గా పని చేస్తూ.. కార్యాలయానికి రాని సత్యనారాయణ గౌడ్ ఉదంతం కూడా బయటికి వచ్చింది. అతడిపై చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు లేఖ రాశారు. అప్పట్లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ అండ చూసుకొని సత్యనారాయణ గౌడ్ నెలకు ఒకసారి వచ్చి సంతకం పెట్టి జీతం తీసుకునేవాడని లేఖలో పేర్కొన్నారు. దీనికి ఐపిఎం డైరెక్టర్ శివ లీల, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కుమార్ సహకరించేవారని.. వారిపై కూడా చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ కోరారు. మహేష్ కుమార్ లేఖ రాసిన నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ఇనిస్ట్యూట్ ఆఫ్ ప్రివెంత్ మెడిసిన్ విభాగంపై దృష్టి సారించినట్టు తెలుస్తోంది.. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో కీలకమైన అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం.. కిందిస్థాయి ఉద్యోగులపై కూడా దృష్టి సారించి పూర్తిగా ప్రక్షాళన చేయాలనే డిమాండ్లు వ్యక్తవుతున్నాయి.

# మాకో టిక్కెట్ కావాలి

◆ గాంధీభవన్ కు నేతల క్యూ




✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 5 :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లోక్సభ ఎన్నికలకూ సమాయత్తం అవుతోంది. ఇప్పటికే ఇన్చార్జిలను నియమించి క్షేత్రస్థాయిలో పార్టీ బలా బలాలను అంచనా వేస్తోంది. క్యాడర్ను సమాయత్తం చేస్తోంది. మరోవైపు సీఎం రేవంత్రెడ్డి రెండు రోజుల క్రితం లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల్లో దరఖాస్తుల విధానం విజయవంతం కావడంతో లోక్సభ ఎన్నికల కోసం కూడా అదే విధానం అవలంబిస్తున్నారు. ఈ క్రమంలో పోటీ చేయాలనుకునేవారు రూ.50 వేలు చెల్లించి దరఖాస్తు అందించాలని సూచించారు.కాంగ్రెస్ లోక్సభ టికెట్ల కోసం తీసుకుంటున్న దరఖాస్తులకు భారీగా స్పందన వస్తోంది. నేతలు క్యూ కడుతున్నారు. ఇందులో ఇద్దరు తెలుగు సినీ నిర్మాతలు కూడా ఉండడం ఇప్పుడు టాలీవుడ్లో హాట్ టాపిక్గా మారింది. నిర్మాత, నటుడు అయిన బండ్ల గణేశ్ మల్కాజ్గిరి స్థానం నుంచి పోటీ చేసేందుకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నాడు. మరో నిర్మాత దిల్ రాజు కూడా లోక్సభ ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన నిజామాబాద్ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. నిర్మాతల మండలి ఎన్నికల సమయంలోనే ఆయన హింట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఈసారి లోక్సభ ఎన్నికల్లో తన అదృష్టం పరీక్షించుకోవాలని చూస్తున్నారు.నిజామాబాద్ జిల్లా దిల్రాజు సొంత జిల్లా. అక్కడి నుంచే పోటీకి దిగే అవకాశం ఉంది. అందుకే ఆయన మాపల్లె చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్వగ్రామం నర్సింగ్పల్లితోపాటు నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడి నుంచి మాజీ మంత్రి జీవన్రెడ్డి కూడా టికెట్ ఆశిస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత కూడా దరఖాస్తు చేసుకుంది ప్రస్తుత వస్తున్న దరఖాస్తుల సరళిని పరిశీలిస్తే ఖమ్మం స్థానానికి ఎక్కువ పోటీ కనిపిస్తోంది. అగ్రనేతలు ఇక్కడి నుంచి పోటీకి యత్నిస్తున్నారు. మాజీ ఎంపీ రేణుకాచౌదరి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీ వీ. హనుమంతరావు, రాజేంద్రప్రసాద్ ఖమ్మం టికెట్ ఆశిస్తున్నారు. ఇక్కడ నుంచి సోనియా గాంధీ పోటీ చేస్తారన్న ప్రచారం కూడా జరుగుతోంది.

# పెరగనున్న గ్రూప్ వన్ పోస్టులు

✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:




తెలంగాణలో గ్రూప్-1 పోస్టులను పెంచేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్టు తెలిసింది. గతంలోని 503 ఖాళీలకు అదనంగా మరో 70కి పైగా పోస్టులను చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో మొత్తం ఖాళీల సంఖ్య 600 వరకూ ఉండే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరి వరకు మరో 130 పోస్టులు ఖాళీ అవుతాయని అధికారులు తేల్చారు. ఇప్పటికే ఆయా శాఖలు ఖాళీల వివరాలను ఆర్థికశాఖకు సమర్పించినట్లు సమాచారం. ఖాళీగా ఉన్న పోస్టులకు మాత్రమే భర్తీ ప్రక్రియ చేపట్టాలా? త్వరలో ఖాళీ అయ్యే పోస్టులకు కూడా నోటిఫికేషన్ ఇవ్వాలా? అనే అంశంపై కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకోనున్నారు.

గతంలో గుర్తించిన 503 గ్రూప్ -1 పోస్టులకు అదనంగా ఇంకా ఏమైన ఖాళీలు ఏర్పడితే ఆ వివరాలు ఇవ్వాలని అన్ని శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టులు, ఏడాది చివరిలో ఖాళీ అయ్యే పోస్టుల వివరాలు విడివిడిగా ఇవ్వాలని సూచించింది. పెంచిన పోస్టులను ఎలా భర్తీ చేయాలనే అంశంపై కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాలా? పాత నోటిఫికేషన్ కు కొనసాగింపుగా సప్లమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలా? అనే అంశంపై మంత్రివర్గం సమావేశం తరువాత క్లారిటీ రానుంది. అయితే గతంలో నిర్వహించిన పరీక్ష పేపర్ లీకవడంతో పరీక్షను రద్దు చేశారు. రెండోసారి నిర్వహించిన పరీక్షలో కొందరి బయోమెట్రిక్ హాజరు తీసుకోలేదని కేసు వేయడంతో హైకోర్టు పరీక్షను రద్దు చేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ. అప్పటి ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్వీస్ కమిషన్ సుప్రీం కోర్టుకు వెళ్లింది. తుది తీర్పు పెండింగ్ లో ఉంది. అయితే ఆ కేసును విచారించి, తీర్పు వచ్చేసరికి సమయం పడుతుందని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. కేసును వెనక్కి తీసుకుని కొత్తగా పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది.తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా గతేడాది అక్టోబరు 16న తొలిసారి ప్రిలిమ్స్ నిర్వహించారు. తరువాత ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగుచూడటంతో కమిషన్ ఆ పరీక్షను రద్దు చేసింది. తరువాత మళ్లీ ఈ ఏడాది జూన్ 11న ప్రిలిమ్స్ నిర్వహించింది. టీఎస్పీఎస్సీ వీరి నుంచి 1:50 నిష్పత్తిలో 25 వేల మందిని ఈ ఏడాది జనవరిలో మెయిన్స్కు ఎంపిక చేసింది. జూన్లో ప్రధాన పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూలు వెలువరించింది. అనూహ్యంగా ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగుచూడటంతో కమిషన్ ఆ పరీక్షను రద్దు చేసింది. తిరిగి జూన్ 11న ప్రిలిమ్స్ నిర్వహించగా 2,33,506 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షను కూడా కోర్టు రద్దు చేసింది. అయితే ఈ తీర్పుపై టీఎస్పీఎస్సీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అది విచారణకు వచ్చి తుది తీర్పు రావడానికి ఎంత సమయం పడుతుందో అని పరీక్ష రాసిన నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు.గ్రూప్ 1 పరీక్షపై ఎలా ముందుకు వెళ్లాలనే విషయమై కొత్తగా ఏర్పాటైన టీఎస్పీఎస్సీ బోర్డు, ప్రభుత్వం న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు పరీక్ష రద్దుచేసి ముందుకెళ్లాలా? లేదా తీర్పు వచ్చే వరకు వేచి ఉండాలా? కొత్తగా గుర్తించే ఖాళీలతో తాజాగా మరో గ్రూప్ 1 నోటిఫికేషన్ వేయడమా? లేదా పాత నోటిఫికేషన్కు అనుబంధంగా చేర్చడమా? అనే విషయమై నిర్ణయం వెలువడాల్సి ఉంది.2011లో ఇచ్చిన గ్రూప్ 1 నోటిఫికేషన్పై న్యాయవివాదాలు తలెత్తడంతో తీవ్ర జాప్యం జరిగింది. ఆ నియామకాలు 2018లో పూర్తయ్యాయి. తాజాగా వివిధ విభాగాల్లోని అదనపు ఖాళీలు గుర్తించిన తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిపాదనల వివరాలను టీఎస్పీఎస్సీ రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్లు, సర్వీసు నిబంధనలు, విద్యార్హతలు అన్నీ పరిశీలించిన తర్వాతే నోటిఫికేషన్ ఇచ్చే విషయమై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు గ్రూప్ 1 నుంచి కిందిస్థాయి వరకు కొత్తగా నోటిఫికేషన్లు ఇస్తే ఆయా ఖాళీల భర్తీకి ఎంత సమయం పడుతుంది? ప్రస్తుతం జారీ చేసిన వాటి నియామక ప్రక్రియ ఎంత వరకు వచ్చిందన్న విషయమై ఇప్పటికే నియామక సంస్థల నుంచి ప్రభుత్వం వివరాలు తీసుకుంది.

# నీళ్ల ఉద్యమానికి తెర తీస్తున్న గులాబీ

✍ జయభేరి, నల్గొండ, ఫిబ్రవరి 5:





కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ బీఆర్ఎస్ యుద్ధానికి సిద్ధమవుతోంది. ప్రధానంగా కృష్ణా జలాల అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కృష్ణా జలాల అంశాన్ని ప్రచారాస్త్రంగా మలుచుకునేందుకు బీఆర్ఎస్ వ్యూహం రచిస్తోంది. కృష్ణా జలాల్లో వాటా తేల్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ చలో నల్లగొండకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది.కృష్ణా జలాలతో అత్యధిక లబ్ధి పొందుతున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంగా బీఆర్ఎస్.. రేవంత్ సర్కార్ పై పోరాటానికి సిద్ధమవుతోంది. ఛలో నల్లగొండ పేరుతో ఈనెలలో భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. లక్ష మందితో నల్లగొండలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని ఆ పార్టీ భావిస్తోంది. నల్లగొండ భారీ బహిరంగ సభ తర్వాత పార్టీ నేతలు నాగార్జున సాగర్ వరకు పాదయాత్ర నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు అధిష్టానం సమాచారం అందించింది.కృష్ణా జలాలకు సంబంధించి సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేఆర్ఎంబీ పరిధిలోకి తీసుకోవడం, అంతకుముందు ఆంధ్రా అధికారులు అనుమతి లేకుండా నీటిని విడుదల చేసుకోవడం వంటి పరిణామాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కృష్ణా జలాల విషయంలో రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీనేలా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కేఆర్ఎంబీకి కృష్ణా నదిపై ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను అప్పగించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుబట్టింది. కృష్ణా జలాల అంశాన్ని బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా మలుచుకోనుంది. తెలంగాణ వాటా తేల్చకుండానే ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం ఏంటని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేత కాదనడానికి ఇదే ఉదాహరణ అని విమర్శించింది. రేవంత్ సర్కార్ ప్రాజెక్టులను ఢిల్లీ ప్రభుత్వ చేతుల్లో పెట్టిందని బీఆర్ఎస్ విరుచుకు పడుతోంది. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి నెలకొందని ఆరోపించింది. భవిష్యత్తులో ఏ ప్రాజెక్ట్ కట్టాలన్నా.. ప్రాజెక్ట్ నుంచి చుక్క నీరు తీసుకోవాలన్న వారి అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని బీఆర్ఎస్ చెబుతోంది. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించింది. గతంలోనే దీనిపై తాము ప్రభుత్వాన్ని హెచ్చరించామని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించబోమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అందుకు విరుద్ధంగా వ్యవహరించి తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతినేలా చేసిందని 2021లో నిర్ణయం తీసుకున్నా.. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించలేదని బీఆర్ఎస్ చెబుతోంది.

ఇప్పటికే నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై బీఆర్ఎస్ ఎంపీలు నిరసన తెలిపారు. ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ను కలిసిన ఎంపీలు, కేఆర్ఎంబీ తీసుకునే నిర్ణయాల వల్ల రాష్ట్రానికి కలిగే నష్టాల గురించి వివరించారు. ప్రాజెక్టుల అప్పగింతపై తమకున్న అభ్యంతరాలను తెలుపుతూ లేఖను అందజేశారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. కృష్ణా ట్రిబ్యునల్లో విచారణ పూర్తయ్యేవరకు ఇరు రాష్ట్రాలకు 50:50 పద్ధతిలో నీటి కేటాయింపులు ఉండేలా చూడాలని కోరారు. రాష్ట్ర సాధనే లక్ష్యంగా కృష్ణా జలాల్లో జరుగుతున్న అన్యాయంపై 2003 ఆగస్టు 26న కోదాడ నుండి కేసీఆర్ పాదయాత్ర చేపట్టారు. 2004లో ఫ్లోరైడ్పై అధ్యయన కోసం కేసీఆర్ రెండ్రోజుల బస్సు యాత్ర చేపట్టారు. మర్రిగూడ,నాంపల్లి, చండూర్, నార్కట్పల్లి మండలాల్లో పర్యటించి ఫ్లోరైడ్ బాధితులతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమయంలోనే గుండె నిండా ఫ్లోరైడ్ బండా... తల్లడిల్లే నల్లగొండ అంటూ కేసీఆర్ పాట రచన చేశారు. మొత్తానికి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ కృష్ణా జలాల్లో వాటా కోసం మరోసారి పోరాటానికి సన్నద్ధమవుతోంది.

# పౌర చట్టమే పరిష్కారం




మోడీ హయాంలో ఎవరూ సాధించలేం అనుకున్నవి సాధించారు. కశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు అవుతుందని ఎవరూ అనుకోలేదు. ట్రిపుల్ తలాక్ రద్దును ఎవరూ ఊహించలేదు. రామమందిరం సఫలీకృతం అవుతుందని ఎవరూ ఊహించలేదు. ఈ దేశంలో ఇవి జరగవు అన్న నిరాశలో ఉన్న జనానికి మోడీ నేను ఉన్నానని సాధించి నిరూపించారు. చట్టసభల్లో 3వ వంతు రిజర్వేషన్లను కూడా మోడీ సాధించారు.మరి ఇన్ని సాధించిన మోడీకి ఇంపార్టెంట్ 'యూసీసీ'పై పడ్డారు. అందరికీ ఒకే పౌరసత్వం అనేది ఇప్పుడు బీజేపీ ముందున్న అతిపెద్ద సవాల్. కులం, మతం ప్రాతిపదికన విభజించిన ఈ దేశంలో ఇదే అతిపెద్ద సవాల్ గా ఉంది. పెద్ద ఉదారవాదులంతా యూసీసీని వ్యతిరేకిస్తున్నారు. యూసీసీని అమలు చేసే అవకాశాలు మెండుగా వచ్చాయి.ప్రయోగాత్మకంగా ముందు ఉత్తరాఖండ్ లో అమలు చేయబోతున్నారు. శుక్రవారం ఫిబ్రవరి 2న ఐదుగురితో కమిటీ ప్రభుత్వానికి తన నివేదిక ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో దీన్ని ఆమోదించబోతున్నారు. ఆ తర్వాత ఫిబ్రవరి 5 నుంచి 8 మధ్య అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి బిల్లు ఆమోదించనున్నారు.2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫార్మ్ సివిల్ కోడ్) వ్యవహారం మళ్లీ ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు అనేక మంది బీజేపీ నేతలు యూసీసీ కోసం ప్రచారాలు చేస్తున్నారు. ఇండియాలో యూనిఫార్మ్ క్రిమినల్ కోడ్ ఇప్పటికే అమల్లో ఉంది. అంటే.. నేరానికి పాల్పడే వారికి మతం, సమాజం వంటి అంశాలతో సంబంధం లేకుండా శిక్షలు అమలవుతున్నాయి. ఉమ్మడి పౌర స్మృతి కూడా ఒకరకంగా ఇలాంటిదే! కానీ చాలా క్లిష్టమైన విషయం. ప్రజల వ్యక్తిగత వ్యవహారాలైన పెళ్లి, విడాకులు, ఆస్థి పంపకాలు, దత్తత వంటి అంశాల్లో మతానికి సంబంధం లేకుండా ఒకే విధమైన చట్టాన్ని తీసుకురావడమే యూనిఫార్మ్ సివిల్ కోడ్.ఇండియాలో ప్రస్తుతం మతం ఆధారంగా వ్యక్తిగత చట్టాలు అమల్లో ఉన్నాయి. వాటన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో ఒకే ఒక్క చట్టాన్ని తీసుకురావడం ఈ యూసీసీ.రాజ్యాంగాన్ని రచించిన వారు ఆర్టికల్ 44లో ఈ ఉమ్మడి పౌర స్మృతిని ప్రస్తావించారు. దేశ ప్రజల ఉమ్మడి పౌర స్మృతి కోసం ప్రభుత్వం ప్రయత్నించాలని పేర్కొన్నారు. అయితే.. ఈ అంశంలో ఉన్న సున్నితత్వాన్ని గ్రహించిన రాజ్యాంగ రూపకర్తలు.. యూసీసీని అమలు చేసే విషయంలో ప్రభుత్వానికే స్వేచ్ఛనిచ్చారు.వాస్తవానికి ఈ యూనిఫార్మ్ సివిల్ కోడ్పై ప్రభుత్వాలు మాట్లాడటం ఇది కొత్త విషయం ఏం కాదు. బీజేపీ కన్నా ముందే.. కేంద్రంలోని చాలా ప్రభుత్వాలు చాలాసార్లు ఈ ఉమ్మడి పౌర స్మృతిపై చర్చలు జరిపాయి. కానీ ఇప్పటివరకు యూసీసీ కార్యరూపం దాల్చలేదు. ఎందుకంటే.. యూసీసీని అమలు చేయడం చాలా కష్టమనే చెప్పుకోవాలి.ఎన్నో మతాలు, విభిన్న ఆచారాలు, సాంప్రదాయాలు, భిన్నత్వాలకు నెలవు భారత దేశం. ఇక్కడ చాలా వరకు అంశాలు మతాలు, ఆచార వ్యవహారాలతో ముడిపడి ఉంటాయి. హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులకు వేరువేరుగా చట్టాలు ఉన్నాయి. పెళ్లి నుంచి విడాకుల వరకు, ఆస్థి పంపకం నుంచి డబ్బు విషయం వరకు అన్నింటికి వేరువేరు చట్టాలు ఉన్నాయి. అలాంటి భారత దేశంలో యూసీసీని అమలు చేయాలంటే చాలా కష్టపడాల్సి ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇండియాకు యూసీసీ అవసరం ఉందని, దానికి మద్దతిచే వారు చెబుతుంటారు. ఉమ్మడి పౌర స్మృతితో లింగ సమానత్వం ఏర్పడుతుందని, మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు. ఇది నిజమే. ఉమ్మడి స్మృతితో సమాన హక్కులు లభిస్తాయి. మహిళలకు వ్యతిరేకంగా ఉన్న కొన్ని సున్నితమైన, వివాదాస్పదమైన అంశాలను సైతం తొలగించవచ్చు.మరోవైపు యూనిఫార్మ్ సివిల్ కోడ్తో దేశం మొత్తం ఒక్కటవుతుందని, ఐకమత్యంతో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని, ప్రజల్లో లౌకికవాదం పెంపొందుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.యూసీసీని అమలు చేయడమే అతిపెద్ద ప్రతికూల విషయం అని విమర్శలు అంటుంటారు. భిన్న మతాలు, ఆచారాలకు నిలవు అయిన ఇండియాలో యూసీసీ వంటి చట్టాల అమలు అసాధ్యమని, ఒక వేళ అమలు చేసినా.. ప్రజల మత స్వేచ్ఛపై భారీ ప్రభావం పడుతుందన్నది విమర్శకుల వాదన.మరోవైపు ఉమ్మడి పౌర స్మృతితో మైనారిటీలపై అధిక ప్రతికూల ప్రభావం పడుతుందని విమర్శలు అంటున్నారు. ఇప్పుడున్న వ్యక్తిగత చట్టాలు.. మతాల అనుగుణంగా ఉన్నాయని, వాటినే ప్రజలు అమలు చేస్తున్నారని చెబుతున్నారు. వీటి స్థానంలో యూసీసీని తీసుకొస్తే.. మైనారిటీలకు ఉన్న ప్రత్యేక హక్కులు బలహీనపడే ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు. వీటిని పరిగణలోకి తీసుకుని యూనిఫార్మ్ సివిల్ కోడ్ను రూపొందించినా.. క్షేత్రస్థాయిలో అమలు చేయడం కష్టమని స్పష్టం చేస్తున్నారు. దేశంలోని పార్టీలు.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ యూసీసీని వాడుకోవడం దురదృష్టకరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తమతమ నియోజకవర్గాల్లో ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు, తరచుగా ఈ యూనిఫార్మ్ సివిల్ కోడ్ అంశాన్ని లేవనెత్తి, ఈ ప్రయోజనాలుంటాయి.. ఆ ప్రయోజనాలంటాయని వారికి చెబుతున్నారని అంటున్నారు.ఇలా ప్రతిసారి రాజకీయాలు అడ్డుపడుతుండటంతో.. ఉమ్మడి పౌర స్మృతిపై అసలైన, అవసరమైన చర్చలు తగ్గిపోతున్నాయన్నది విశ్లేషకుల మాట. ఫలితంగా యూసీసీలోని సానుకూల, ప్రతికూల అంశాలపై చర్చలు జరగటం లేదన్నది వారి అభిప్రాయం.

# థాయిలాండ్‌లో రకుల్ ప్రీత్ సింగ్ బ్యాచిలర్ పార్టీ.. ఫొటోలు వైరల్



తన అందం, అభినయంతో టాలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది రకుల్ ప్రీత్ సింగ్. టాలీవుడ్‌లో అగ్రహీరోలతో నటించిన ఈ ఢిల్లీ భామ ప్రస్తుతం తన దృష్టిని అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. అయితే ఈ భామ త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటుడు జాకీ భగ్నానీతో రకుల్ ఈ నెల 21న గోవాలో పెళ్లి చేసుకోబోతుంది. ఈ క్రమంలో రకుల్ ప్రీత్ సింగ్ తన స్నేహితులకు బ్యాచిలర్ పార్టీ ఇచ్చింది. థాయ్ లాండ్ వేదుకగా ఈ బ్యాచిలర్ పార్టీ జరుగగా.. ఈ పార్టీకి టాలీవుడ్ హీరోయిన్స్ ప్రగ్యా జైస్వాల్, సీరత్ కపూర్, మంచు లక్ష్మి తదితరులు హాజరయ్యారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫిబ్రవరి 21న గోవాలోని ఓ రిసార్ట్‌లో కుటుంబసభ్యులు, స్నేహితులు, సన్నిహితుల సమక్షంలో రకుల్ పెళ్లి గ్రాండ్‌గా జరుగనుంది. ఇదిలావుంటే.. రకుల్ ప్రస్తుతం హిందీలో మేరీ పత్నీ కా రీమేక్‌లో నటిస్తోంది. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు తమిళంలో తెరకెక్కుతున్న ఇండియన్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తోంది. రకుల్ తెలుగులో చివరగా 2021లో వచ్చిన కొండపొలంలో నటించింది. ఆ తర్వాత హిందీపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది.

# అల్లు అర్జున్ తర్వాత విజయ్ దేవరకొండ..



అగ్ర హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. తన సినిమాల విశేషాలను అభిమానులతో పంచుకోవడంతో పాటు సోషల్ ఇష్యూస్ మీద కూడా స్పందిస్తుంటారు. తాజాగా ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో మరో మైలురాయిని చేరుకున్నారు. ఈ సోషల్‌మీడియా ప్లాట్ ఫామ్‌పై ఆయన్ని అనుసరించే అభిమానుల సంఖ్య 21 మిలియన్స్‌కు చేరుకుంది. అల్లు అర్జున్ తర్వాత తెలుగులో ఆ స్థాయిలో ఫాలోవర్స్‌ను సంపాదించుకున్న హీరోగా విజయ్ దేవరకొండ నిలిచారు. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా వ్యక్తపరచడం, రాజీలేని వ్యక్తిత్వం ఆయనకు తిరుగులేని అభిమాన గణాన్ని తెచ్చిపెట్టాయి. తెలుగుతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా విజయ్ దేవరకొండకు అభిమానులున్నారు. ప్రస్తుతం ఆయన 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో నటిస్తున్నారు. పరశురామ్ దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది.


# గ్రామీల్లో టేలర్ స్విఫ్ట్ రికార్డు.. నాలుగోసారి బెస్ట్ ఆల్బమ్ అవార్డు

పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్ చరిత్ర సృష్టించింది. గ్రామీ మ్యూజిక్ అవార్డుల్లో కొత్త చరిత్రను లిఖించింది. బెస్ట్ ఆల్బమ్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ఆమె నాలుగోసారి కైవసం చేసుకున్నది. ఇవాళ జరిగిన గ్రామీ అవార్డుల ప్రదానోత్సవంలో మిడ్‌నైట్స్ అన్న ఆల్బమ్‌కు ఆ అవార్డు దక్కింది. బెస్ట్ ఆల్బమ్ క్యాటగిరీలో నాలుగుసార్లు అవార్డు గెలిచిన తొలి సింగర్‌గా ఆమె నిలిచింది. అయితే మూడుసార్లు బెస్ట్ ఆల్బమ్ గెలిచిన సింగర్లలో స్టీవ్ వండర్, పౌల్ సిమన్, ఫ్రాంక్ సినత్రాలు ఉన్నారు. సెలీన్ డియాన్ చేతుల మీదుగా టేలర్ స్విఫ్ట్ అవార్డును అందుకున్నది. మిడ్‌నైట్స్ ఆల్బమ్.. టేలర్ స్విఫ్ట్ రూపొందించిన పదవ ఆల్బమ్ కావడం విశేషం. ఈ ఏడాది రికార్డ్ ఆఫ్ ద ఇయర్, సాంగ్ ఆఫ్ ద ఇయర్, బెస్ట్ పాప్ సోలో పర్ఫార్మెన్స్, బెస్ట్ పాప్ డుయో, బెస్ట్ పాప్ వోకల్ ఆల్బమ్ కేటగిరీల్లోనూ టేలర్ ఈసారి నామినేట్ అయ్యారు. మిడ్‌నైట్స్ కు బెస్ట్ పాప్ వోకల్ ఆల్బమ్ అవార్డు కూడా దక్కింది. గ్రామీ పురస్కారాల వేళ టేలర్ స్విఫ్ట్ ఓ సర్‌ప్రైజ్ ప్రకటన కూడా చేసింది. తన 11వ స్టూడియో ఆల్బమ్‌ను రిలీజ్ చేస్తున్నట్లు ఆమె చెప్పింది. బెస్ట్ పాప్ వోకల్ ఆల్బమ్ అవార్డు అందుకున్న సమయంలో ఆమె ఈ విషయాన్ని తెలిపింది. ఏప్రిల్ 19వ తేదీన కొత్త ఆల్బమ్ రిలీజ్ అవుతోందని, ద టార్చర్డ్ పోయెట్స్ డిపార్ట్‌మెంట్ అన్న పేరుతో ఆ ఆల్బమ్ రిలీజ్ చేయనున్నట్లు ఆమె చెప్పారు.



# నేరుగా ఓటీటీలోకి

పంకజ్ త్రిపాఠి, సారా అలీఖాన్, విజయ్ వర్మ, కరిష్మా కపూర్, డింపుల్ కపాడియా, సంజయ్ కపూర్, టిస్కా చోప్రా, సోహైల్ నయ్యర్ ముఖ్య తారాగణంగా తెరకెక్కిన చిత్రం 'మర్డర్ ముబారక్'. హోమీ అడజానియా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా మాడాక్ ఫిల్మ్స్‌పతాకంపై తెరకెక్కుతున్నది. ఈ మిస్టరీ థ్రిల్లర్ నేరుగా ఓటీటీ వేదికగా ప్రదర్శితం కానున్నది. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం సోమవారం విడుదల చేసింది. మార్చి 15 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ వెల్లడించారు. అనూజా చౌహాన్ రాసిన పుస్తకం 'క్లబ్ యు టు డెత్' ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి కేసు దర్యాప్తు చేసే పోలీస్ ఆఫీసర్‌గా నటించారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com